# KNR INSTITUTE OF POLICE
# P.R.REDDY PUBLICATIONS
## TSPSC : FOREST OFFICERS
## STATEWIDE CHAPTERWISE MOCK TEST-01
## PAPER-I
## EXPLANATION

**Time : 90 minutes** **Max. Marks : 100**

**1) జవాబు : 4**

**వివరణ :**

దీన్ని రూపొందించింది గుజరాత్ కి చెందిన భాగ్యశ్రీ సెరు దీని ప్రచార కర్త కుమారీ సంస్థ సారధి దాబీ జానకి

**2) జవాబు : 4**

**వివరణ :**

కేంద్ర రాష్ట్రాల వాటా 50:50

2007 లో ప్రారంభించారు

దీన్ని మన్మోహన్ సింగ్ ఆంధ్రప్రదేశ్ తీర్మానం అని ప్రకటించారు.

**3) జవాబు : 2**

**వివరణ :**

దీన్ని 1998 లో ప్రవేశపెట్టారు. రైతులకు సం॥ పొడవున ఋణాలు అందిస్తారు. కార్డు పరిమితి మూడు సంవత్సరాలు.

**4) జవాబు : 3**

**వివరణ :**

మాన్యుల్ వాల్స్ స్థానంలో ఎన్నికయ్యాడు.

**5) జవాబు : 3**

**వివరణ :**

వీరి విధి గ్రామాలతో కమ్యూనికేషన్ కలిగి ఉండడం

**6) జవాబు : 4**

**వివరణ :**

14 రోజులపాటు ఈ విన్యాసాలు మాల్దీవులలో నిర్వహించారు. కౌంటర్ టెర్రరిజమ్ పై పోరుకు.

**7) జవాబు : 2**

**వివరణ :**

కల్కి సుబ్రమణ్యం దీన్ని సహజ్ ఇంటర్నేషనల్ స్కూల్ లో ప్రారంభించారు.

**8) జవాబు : 3**

**వివరణ :**

ఈ విధంగా ICC మహిళ క్రీడాకారిణుల పెర్లు తెలపడం ఇది మొదటిసారి.

**9) జవాబు : 2**

**వివరణ :**

అత్యవసర సమయాల్లో ఆదుకొవడానికి

**10) జవాబు : 3**

**వివరణ :**

రాజస్థాన్ టాంగా రేసులను నిషేదించినందుకు సుప్రిం ఈ తీర్పు ఇచ్చింది.

**11) జవాబు : 4**

**వివరణ :**

**12) జవాబు : 1**

**వివరణ :**

ఈయన నైజిరియా కి చెందిన పర్యావరణ మంత్రి

**13) జవాబు : 4**

**వివరణ :**

ఇది ప్రపంచంలోనే ఎకైక మంచినీటి దీవి ఇది అస్సాంలో కలదు

**14) జవాబు : 2**

**వివరణ :**

BRICS సదస్సు Goa లో జరిగింది 7వ ఆరోగ్య సదస్సు చైనాలో జరగనుంది 2017 లో

**15) జవాబు : 2**

**వివరణ :**

వరి కోతల తరువాత జరుపుకుంటారు.

**16) జవాబు : 4**

**వివరణ :**

SK రాయ్ స్థానంలో వచ్చాడు

2016 సెప్టెంబర్ నుండి తాత్కాలిగంగా ఉన్నారు.

**17) జవాబు : 2**

**వివరణ :**

మధ్యప్రదేశ్ IPS క్యాడర్ 2 సం.ల కాలానికి నియమించబడ్డాడు.

**18) జవాబు : 2**

**వివరణ :**

ఈ ఘనత సాధించిన ఆరవ రాష్ట్రం

**19) జవాబు : 4**

**వివరణ :**

దీన్ని State Bank Mobicash అంటారు. దీన్ని పంజాబ్,రాజస్థాన్ హర్యానా బీహార్ లో ప్రారంభించారు.

**20) జవాబు : 4**

**వివరణ :**

ప్యూరోరికో దేశానికి చెందినది

**21) జవాబు : (2)**

**వివరణ :**

జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను పెంచుకునేందుకు రాజ్యాంగం రాష్ట్రాలకు అధికారం కల్పించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సమగ్ర సర్వేను అనుసరించి రాష్ట్రంలో ST ల జనాభా 10% కు SC ల జనాభా 16.5% గా నమోదైనది. దీని ప్రకారం SC లకు 1% మరియు ST లకు 3% రిజర్వేషన్లను పెంచాలని ప్రభుత్వం యోచిస్తుంది. తెలంగాణాలో SC, ST, BC మరియు మైనారిటీలకు 50% రిజర్వేషన్లు అమలవుతున్నాయి. అంతకు మించి రిజర్వేషన్లు పెంచవలసివస్తే రాజ్యాంగ సవరణ చేయవలసి ఉంటుందని సుప్రీంకోర్టు సూచిస్తుంది.

**22) జవాబు : (1)**

**వివరణ :**

UIDAI కు అనుబంధంగా ఏర్పడిన రాష్ట్రస్థాయి సాధికారితా కమిటీకి ముఖ్యమంత్రి చైర్మన్ గాను, హోం, ఆర్థిక, పంచాయితీ రాజ్, రెవెన్యూ, అటవీ, IT, పురపాలక శాఖ మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఎన్నికల ప్రధానాధికారి సభ్యులుగా ఉంటారు.

**23) జవాబు : (4)**

**వివరణ :**

ఎల్‌బ్రస్ పర్వత ప్రాంతం నుండి బాక్సన్, మాల్కా, కుబన్ నదులు ప్రవహిస్తాయి. ఎల్‌బ్రస్ పర్వత శ్రేణి ఆసియా, ఐరోపాల సరిహద్దుగా భావించే కాకాసస్ పర్వత శ్రేణిలో ఉంది. ఎల్‌బ్రస్ పర్వతం ఎత్తు తూర్పున 18,442 అడుగులు, పడమర 18,510 అడుగులు.

**24) జవాబు : (2)**

**వివరణ :**

సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం అన్నారంలో రూ. 100 కోట్లతో ప్రీమియర్ సౌర పరిశ్రమను విస్తరించారు. అందులో ఉత్పత్తి చేసిన ఈ-వాహనాలను జులై 29, 2017 న రాష్ట్ర మంత్రులు మహేందర్ రెడ్డి మరియు KTR లు ప్రారంభించారు.

**25) జవాబు : (4)**

**వివరణ :**

జులై 29, 2017 న సినారె జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని రూపొందించిన "స్మర నారాయణీయం" సంచికను ఆవిష్కరించారు.

**26) జవాబు : 2**

**వివరణ :**

భవనం పై నుంచి విమానం ప్రయాణిస్తున్నప్పుడు కిటికీలు కంపించడాన్ని అనునాదం అంటారు. ఒకే సహజ పౌనఃపున్యము గల రెండు వస్తువులు ఒక దాని ప్రభావంతో మరొకటి అత్యధిక కంపన పరిమితికి లోనుకావడంను అనునాదం అంటారు.

**27) జవాబు : 1**

**వివరణ :**

ధ్వని బహుళ పరావర్తనం అనే సూత్రంపై పనిచేసే స్టెతస్కోప్ ను కనుగొన్న శాస్త్రవేత్త లెన్నాక్. ధ్వని బంధక పదార్థంపై పడిన ధ్వని వెనకకు రావడాన్ని ధ్వని పరావర్తనం అంటారు.

**28) జవాబు : 1**

**వివరణ :**

ట్రాఫిక్ సిగ్నల్స్ అనేవి కాంతి కాంతి సంపూర్ణాంతర పరావర్తనం ధర్మంపై ఆధారపడి పని చేస్తాయి.

**29) జవాబు : (3)**

**వివరణ :**

జలగలను ఉపయోగించి చెడు రక్తాన్ని తొలగించే విధానాన్ని "ఫ్లిబోటమి" అంటారు. జలగ ఒక్కసారి రక్తాన్ని తీసుకొంటే 10-14 నెలలు జీవించగలదు. జలగలను ఉపయోగించి రోగి శరీరంలో నుండి రక్తమును తీయడాన్ని 'లీచింగ్' అంటారు.

**30) జవాబు : (2)**

**వివరణ :**

మొత్తని శరీరం గల జీవులను మొలస్కా వర్గంలో చేర్చారు. వీటి అధ్యయనాన్ని "మొలకాలజీ" అంటారు. ఈ వర్గానికి చెందిన టెరిడో అనే జీవి పడవలకు రంధ్రాలు చేస్తుంది.

**31) జవాబు : (2)**

**వివరణ :**

స్పైరులీనా – వీటిలో ప్రోటీన్స్ అధికంగా ఉండుట వలన ట్యాబ్లెట్స్ తయారిలో ఉపయోగిస్తారు. నాస్టాక్, అనబీనా – ఇవి వాతావరణంలో నత్రజనని స్థాపించును, వీటిని జీవ ఎరువులుగా పంట పొలాలలో వాడతారు. అగర్-అగర్ అనునది శైవల పదార్థం, దీనిని కణజాల వర్ధనంలో ఉపయోగిస్తారు. డయాటమ్స్ లో సిలికా ఉంటుంది. వీటిని గాజు, లోహ, రంగులు, టూత్‌పేస్ట్, సబ్బులు మొదలుగు పరిశ్రమలలో ఉపయోగిస్తారు.

**32) జవాబు : (1)**

**వివరణ :**

| కారకం | పరాగ సంపర్క విధానం | ఉదా॥ |
|---|---|---|
| 1) గాలి | ఎనిమోఫిలీ | వరి, గోధుమ మొ॥ గడ్డి జాతులు |
| 2) నీరు | హైడ్రోఫిలి | వాలిస్‌నేరియా, జోస్టిరా |
| 3) పక్షులు | ఆర్నిథోఫిలి | బిగోనియా, ఎరిథ్రినా |
| 4) జంతువులు | జూఫిలీ | - |
| 5) క్షీరదాల | మామ్మకోఫిలీ | - |
| 6) బీటిల్ | కాంథరోఫిలీ | - |
| 7) కీటకాలు | ఎంటమోఫిలీ | నైట్ క్వీన్, బోగన్‌విలియా |
| 8) గబ్బిలాలు | కీరాప్టిరోఫిలి | మ్యూసా, కదంబ |
| 9) నత్తలు | మెలికోఫిలి | అరాయిడ్స్ |
| 10) పాములు | ఒఫియోఫిలీ | మొగలి |

**33) జవాబు : (4)**

**వివరణ :**

క్రస్టేషియా అధ్యయనాన్ని కార్సినాలజి అంటారు. ఇవి ప్రధానంగా నీటిలో పెరుగుతాయి. వీటి రక్తంలో హీమోసైనిన్ అనే వర్ణకం ఉండడం వలన వీటి రక్తం నీలంగా ఉంటుంది.

**34) జవాబు : (4)**

**వివరణ :**

ట్రిటికేల్ అనునది మొట్ట మొదట సంకరణం చేసిన మొక్క ఇది గోధుమ (ట్రిటికం) మరియు రైసికేల్ సిరేల్‌ల ఫలితంగా ఏర్పడింది.

**35) జవాబు : 3**

**వివరణ :**

మానవుని దృష్టి జ్ఞానమును గూర్చి అధ్యయనం చేయు శాస్త్రం ఆప్తమాలజీ

**36) జవాబు : 2**

**వివరణ :**

మొదటి కర్ణాటక యుద్ధానికి సత్వర కారణము ఆస్ట్రియన్ వారసత్వ యుద్ధం.

**37) జవాబు : 3**

**వివరణ :**

భారతదేశంలో మొదటి పోర్చుగీస్ వైస్‌రాయ్ ఫ్రాన్సిస్కోడి అల్మడా

**38) జవాబు : 1**

**వివరణ :**

ఈస్ట్ ఇండియా కంపెనీ మొదటి గవర్నర్ ఫ్రాన్సిస్ డ్రాక్

**39) జవాబు : 3**

**వివరణ :**

భర్తతో సమానంగా రాజ్యాధికారం అనుభవించిన రాణి ముంతాజ్ మహల్

**40) జవాబు : 2**

**వివరణ :**

జిజియా పన్నును రద్దు చేసిన మొగల్ చక్రవర్తి ఒకటవ బహదూర్ షా.

**41) జవాబు : 2**

**వివరణ :**

రాం మోహన్ రాయ్‌కి రాజా అని బిరుదునిచ్చి భరణం పెంచాల్సిందిగా విజ్ఞప్తి చేసిన మొగల్ పరిపాలకుడు రెండవ అక్బర్.

**42) జవాబు : 1**

**వివరణ :**

గాలివాన (హరికేన్) అనేది ఒక ప్రకృతి విపత్తు.

**43) జవాబు : 4**

**వివరణ :**

కరువు, దుర్భిక్షం, పర్యావరణ భ్రష్టతలు Slow - Oneset డిజాస్టర్ / విపత్తుకి ఉదాహరణలు.

**44) జవాబు : 1**

**వివరణ :**

అంతర్జాతీయ విపత్తుల ప్రతిస్పందనకు ఐక్యరాజ్య సమితి (Office for Coordination of Humanitarian Affairs) ని ఐక్యరాజ్య సమితి జవాబుదారీ చేసింది.

**45) జవాబు : 4**

**వివరణ :**

విపత్తుల ప్రభావాన్ని సంరక్షణ ప్రణాళికీకరణ, సలక్షణ అవగాహన తయారీ, సలక్షణ నివారణ చర్యలు వలన ఎక్కువగా తగ్గించవచ్చు

**46) జవాబు : 1**

**వివరణ :**

సుస్థిరాభివృద్ధి కొరకు వనరుల వినియోగరేటు, పునరుద్ధరణ రేటులు సమానంగా ఉండాలి.

**47) జవాబు : 3**

**వివరణ :**

వనరుల వినియోగ క్రమంలో వెలువడే వ్యర్థాలను పున: చక్రీయం చేసి తిరిగి వినియోగించుకోవడాన్ని వనరుల అభిలషణీయ వినియోగం అంటారు.

**48) జవాబు : 3**

**వివరణ :**

పర్యావరణమును పరిరక్షిస్తూ సుస్థిరాభివృద్ధిని సాధించడానికి వనరుల వినియోగంలో పాటించవలసిన 4 'ఆర్' (R) లు: Reuse, Recycle, Rescue, Reduce.

**49) జవాబు : 2**

**వివరణ :**

సుస్థిరాభివృద్ధి కొలమానాలలో ఒకటి అయిన 'Green Accounting' యొక్క సరియైన సమీకరణం $NNP = GNP - D_{N.}$

**50) జవాబు : 1**

**వివరణ :**

ప్రపంచాభివృద్ధి నివేదిక-2000 ప్రకారం సుస్థిరాభివృద్ధిలో ప్రధానమయిన అంశం ప్రజలందరి జీవన నాణ్యతను పెంచడం.

**51) జవాబు : 4**

**వివరణ :**

తెలంగాణ పీఠభూమిలో హైదరాబాద్ సముద్ర మట్టానికి సుమారు 600 మీటర్ల ఎత్తులో వుంది.

**52) జవాబు : 1**

**వివరణ :**

ఉత్తర తెలంగాణ జిల్లాలకు వర ప్రదాయిని అయిన మంజీరా నది జన్మ స్థానం మహారాష్ట్రలోని బాలాఘాట్ పర్వతాలు.

**53) జవాబు : 2**

**వివరణ :**

మున్నేరు నదిని పాకాల నది అనికూడ అంటారు. ఇది వరంగల్ జిల్లాలో పాకాల వద్ద పుట్టి ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణాజిల్లాలో కృష్ణానదిలో కలిసిపోతుంది.

**54) జవాబు : 4**

**వివరణ :**

మహిళా సాధికారత, పేదరిక నిర్మూలన, శిశుమరణాలరేటును తగ్గించడం అనేవి ఐక్యరాజ్య సమితి 'మిలీనియం డెవలప్‌మెంట్ గోల్స్'.

**55) జవాబు : 2**

**వివరణ :**

విస్తీర్ణపరంగా భారతదేశంలోని అతిపెద్ద రాష్ట్రాల అవరోహణ క్రమం : రాజస్థాన్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్.

**56) జవాబు : 2**

**వివరణ :**

కోకో ఛానల్ భారత్ - మయన్మార్ మధ్య ఉంది.

**57) జవాబు : 2**

**వివరణ :**

హిందూ మహాసముద్రంలో భారత్-శ్రీలంకలను వేరుచేస్తున్న భూస్వరూపాల వరుస క్రమం (ఉత్తరం నుంచి దక్షిణానికి) : పాక్ జలసంధి, పాక్ అఖాతం, ఆడమ్స్ బ్రిడ్జ్, మన్నార్ సింధూశాఖ

58) జవాబు : 1

వివరణ :

పొడవైన తీరరేఖ గల రాష్ట్రాల అవరోహణ క్రమం : గుజరాత్, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్ర.

59) జవాబు : 4

వివరణ :

రాడ్ క్లిఫ్ రేఖ : పాక్ – ఇండియా

డ్యురాండ్ రేఖ : పాక్ – ఆఫ్ఘనిస్థాన్

డ్యురాండ్ రేఖ : భారత – ఆఫ్ఘనిస్థాన్

మెక్ మోహన్ : ఇండియా – చైనా

60) జవాబు : 2

వివరణ :

'డంకన్ పాసేజ్' లిటిల్ అండమాన్ – దక్షిణ అండమాన్ దీవులు మధ్య గుండా పోతుంది.

61) జవాబు : 3

వివరణ :

హిమాలయాలు ఏర్పడడానికి కారణం టెథిస్ భూ అభినీతిలోని నిక్షేపాలు ముడతలు పడటం.

62) జవాబు : 1

వివరణ :

పశ్చిమం నుంచి తూర్పునకు హిమాచల్‌లో కనిపించే పర్వతశ్రేణుల వరుసక్రమం : పీర్‌పంజల్, ధౌలధర్, నాగటిబ్బా, ముస్సోరి.

63) జవాబు : 2

వివరణ :

ట్రాన్స్ హిమాలయ ప్రాంతం ఉత్తరం నుంచి దక్షిణానికి కనిపించే పర్వత శ్రేణులు వరుస క్రమం : కారకోరం, లడక్, కైలాస్, జస్కర్.

64) జవాబు : 1

వివరణ:

"దేశంలో వస్తు సేవల ఉత్పత్తిలో వచ్చే పెరుగుదలను ఆర్థిక వృద్ధి" అందురు. అంటే ఒక దేశంలో జాతీయోత్పత్తి పెరుగుదల ఆర్థిక వృద్ధి. ఇది పరిమాణాత్మక మార్పును తెల్పును. ఉదా : దేశ స్థూల జాతీయోత్పత్తి పెరుగుదల లేదా దేశంలో జిడిపి పెరుగుదల.

65) జవాబు : 3

వివరణ:

అల్పాభివృద్ధి చెందిన దేశాలు అల్పస్థాయి సమతౌల్య బోనులో బంది అయి ఉన్నాయని పేర్కొన్న ఆర్థికవేత్త రిచర్డ్ ఆర్. నెల్సన్.

66) జవాబు : 2

వివరణ:

సంతులిత వృద్ధి సిద్ధాంతం రాగ్నార్‌నర్క్స్ ప్రతిపాదించాడు, దీనిని రోజెన్‌స్టీన్ రోడాన్, ఆర్థర్ లూయిస్, స్కిటోవిస్కి లైబెన్‌స్టీన్‌లు సమర్థించారు. ఈ యొక్క సిద్ధాంతాన్ని రాగ్నార్‌నర్క్స్ ప్రాబ్లమ్ ఆఫ్ క్యాపిటల్ ఫార్మేషన్ ఇన్ అండర్ డవలప్‌డు కంట్రీస్ అనే గ్రంథంలో వివరించెను, రోజెన్‌స్టీన్ రోడాన్ పేర్కొన్న పరిమిత మార్కెట్ ఆర్థిక వ్యవస్థ ఆధారంగా రాగ్నార్‌నర్క్స్ తన సిద్ధాంతమును వివరించెను, పరిమిత మార్కెట్ ఆర్థిక వ్యవస్థ ఏర్పడుటకు కారణం పేదరికపు విషవలయాలే.

67) జవాబు : 1

వివరణ:

అభివృద్ధి చెందిన దేశాల్లో ప్రజలు తక్కువ సమయం పనిచేసినా, హెచ్చు విశ్రాంతిని కోరుకుంటారు. దీనివల్ల జాతీయాదాయం తగ్గినా, నికర ఆర్థిక సంక్షేమం పెరుగును.

68) జవాబు : 1

వివరణ:

భౌతిక జీవన ప్రమాణ సూచి రూపకల్పనలో పరిగణలోకి తీసుకున్న అంశాలు:

1) అక్షరాస్యత 2) శిశుమరణాలరేటు

3) ప్రజల ఆయుద్దాయం

69) జవాబు : 4

వివరణ:

మానవాభివృద్ధి సూచికలో రెండవ అంశమైన విజ్ఞానాన్ని క్రింది వాటితో పోలుస్తారు.

1) వయోజన అక్షరాస్యత

2) ప్రాథమిక విద్యలో నమోదు నిష్పత్తి

3) ద్వితీయ విద్యలో నమోదు నిష్పత్తి

4) తృతీయ విద్యలో నమోదు నిష్పత్తి

70) జవాబు : 1

వివరణ:

నిలదొక్కుకునే అభివృద్ధి అనగా ప్రస్తుత తరం వారి అవసరాలను, భవిష్యత్తు తరం వారి అవసరాలను పాడుచేయకుండా తీర్చడం

71) జవాబు : 2

వివరణ:

రోస్టవ్ వృద్ధి దశలను 5 దశలుగా విభజించవచ్చు.

1) సాంప్రదాయ సమాజం

2) ప్లవన దశకు కావలసిన ముందు పరిస్థితులు

3) ప్లవన దశ

4) పరిపక్వ దశకు గమనం

5) సామూహిక వినియోగం

ప్లవన దశ సంభవించుటక దిగువ నిబంధనలు పాటించవలెను.

ఎ) జాతీయాదాయంలో ఉత్పాదక పెట్టుబడి 5% నుండి 10% పైగా పెరగవలెను.

బి) అధిక వృద్ధిరేటుతో కొన్ని పురోగామి రంగాలు వృద్ధి చెందాలి.

సి) అభివృద్ధి లేదా విస్తరణను ప్రోత్సహించు సాంస్కృతిక పరిస్థితులు ఉండవలెను.

ప్లవన దశలను కొన్ని దేశాలు పొందినకాలం

బ్రిటన్ : 1783 – 1802

ఇండియా :1952

72) జవాబు : 2

వివరణ:

1793 చార్టర్ చట్టం ద్వారా బోర్డు కార్యదర్శిని బ్రిటిష్ పార్లమెంట్‌లో కూర్చోడానికి అనుమతినిచ్చారు.

73) జవాబు : 1

వివరణ:

1935 భారత ప్రభుత్వ చట్టం ప్రకారం దేశంలో 10 శాతం మంది ఓటుహక్కు కల్పించారు.

**74)** **జవాబు : 2**

**వివరణ:**

రాజ్యాంగంలో 21వ ప్రకరణ జీవించే హక్కు "చట్టం నిర్ధారించిన పద్దతిని" జపాన్ రాజ్యాంగం నుండి తీసుకున్నారు.

**75)** **జవాబు : 2**

**వివరణ:**

రాజ్యాంగంలోని 32 నిబంధన కింద ఒక వ్యక్తి ప్రాథమిక హక్కుల ఉల్లంఘనపై సుప్రీంకోర్టుకు అప్పీల్ చేసుకోచ్చు.

**76)** **జవాబు : 2**

**వివరణ:**

రాజ్యాంగంలో 43వ  ప్రకరణ కనీస జీవనభృతి, కనీస వేతనం మొదలగు వాటి గురించి తెలుపుతుంది.

**77)** **జవాబు : 3**

**వివరణ :**

పటేల్ గ్రామ నిర్వహణ

జిల్లాస్థాయిలో చిన్న భాగానికి పాలనాధికారి హవల్దార్.

హవల్దార్‌కి సహాయకులు మజుందార్, ఫడ్నవీస్

**78)** **జవాబు : 4**

**వివరణ :**

స్వరాజ్య సరిహద్దు కావలి వున్న ప్రజలను తామే దోపిడి చేయకుండా ఉండడానికి చౌత్ (1/4) సర్దేశ్ ముఖి (1/10) ఘాస్ దవ అనగా పశుగ్రాసం పన్ను

**79)** **జవాబు : 1**

**వివరణ :**

ఇతని కాలంలో మహారాష్ట్ర ప్రభావం అత్యున్నత దశకు చేరుకుంది.

**80)** **జవాబు : (3)**

**వివరణ :**

శాతవాహన చక్రవర్తి హాలుడు కాలం నాటికి శాతవాహనుడు కృష్ణానదిని దాటినట్టుగానీ కళింగ వారి ఆధీనంలో ఉన్నట్లుగానీ ఆధారాలు లేకపోవడాన్ని బట్టి హాలుని కాలంలో శాతవాహనుల రాజ్యం తెలంగాణ పరిసర ప్రాంతాల్లో ఉన్నదని భావించవచ్చు, అప్పుడు లీలావతితో హాలుని పెళ్లి జరిగిన సప్తగోదావరి ప్రాంతం చరిత్ర గ్రంథాల్లో నమోదయి ఉన్నట్లు తూర్పు గోదావరి జిల్లాలోని ద్రాక్షారామం కాదని చెప్పాల్సి వస్తుంది, డా॥ సంగనభట్ల నర్సయ్య నిరూపించినట్టు కరీంనగర్ జిల్లాలోని ధర్మపురికి 40 కి.మీ.ల దూరంలో వేంపల్లి వెంకటరావుపేట దగ్గర గోదావరి తీరంలో ఉన్న భీమేశ్వరాలయం ఉంది. అక్కడ గోదావరి ఏడుపాయలుగా చీలి ఉంది, హాలుని పెళ్ళి జరిగింది ఇక్కడేనని భావించాలి.

**81)** **జవాబు : (2)**

**వివరణ :**

కన్హడి యొక్క మహా మాత్రుడు నాసిక్‌లో శ్రమణులకై (బౌద్ధ సన్యాసులు) గుహలు తవ్వించాడు, అశోకుని శాసనాలో మహా మాత్రులనే ఉద్యోగులున్నారు, దీనినిబట్టి శాతవాహనులు మౌర్యుల పరిపాలన విధానాన్ని అనుసరించారని చెప్పవచ్చును.

**82)** **జవాబు : (4)**

**వివరణ :**

కుంతల శాతకర్ణి తన భార్య మలయవతితో సరసమాడుతూ మొరటుగా ప్రవర్తించాడని దానితో ఆమె మరణించిందని వాత్స్యాయనుడు తన గ్రంథమైన కామసూత్రలో పేర్కొన్నాడు.

**83)** **జవాబు : (2)**

**వివరణ :**

గౌతమీపుత్ర శాతకర్ణి తల్లి అయిన గౌతమీ బాలశ్రీ ఇతని మరణానంతరం వాశిష్టపుత్ర పులోమావి పరిపాలన కాలంలో నాసిక్ శాసనాన్ని వేయించింది, ఈ యొక్క శాసనంలో గౌతమీపుత్ర శాతకర్ణి రాజకీయ విజయాలను, గుణ గణాలను గురించి వివరించింది.

**84)** **జవాబు : (2)**

**వివరణ :**

గౌతమీ బాలశ్రీ యొక్క నాసిక్ శాసనంలో వాశిష్ట పుత్ర పులోమావిని దక్షిణాపథేశ్వరుడు అనే బిరుదుతో సంబోధించడం జరిగింది.

**85)** **జవాబు : (1)**

**వివరణ :**

1) మజ్లిస్-ఇ-మురఫా – సుప్రీంకోర్టు

2) మహ్‌కాయ్-సదర్ – హైకోర్టు

3) ఫౌజ్‌దారి అదాలత్ – క్రిమినల్ కోర్టు

**86)** **జవాబు : (4)**

**వివరణ :**

మొదటి సాలార్జంగ్ వ్యక్తిగత కార్యదర్శిగా సయ్యద్ హుస్సేన్ బిల్‌గ్రామి పని చేసాడు.

**87)** **జవాబు : (3)**

**వివరణ :**

హైద్రాబాద్ రాజ్యంలో హాలీసిక్కా అనే వెండి నాణెంను ఆఫ్జల్ ఉద్దౌలా పరిపాలన కాలంలో ప్రవేశపెట్టడం జరిగింది.

**88)** **జవాబు : (3)**

**వివరణ :**

1894 ఉద్యోగుల సివిల్ లిస్ట్ ప్రకారం హైద్రాబాద్ రాజ్యంలో మొత్తం గెజిటెడ్ ఉద్యోగులు 680 మంది ఇందులో ముల్కియేతర ఉద్యోగులు 447 మంది దీనిలో ముల్కియేతర హిందూ ఉద్యోగులు 43 మంది.

**89)** **జవాబు : (2)**

**వివరణ :**

హైదరాబాద్ సంస్థానంలో రోజురోజుకి ముల్కిలకు ఉద్యోగాలు దొరకడం కష్టతరమైపోయింది. ముల్కీ అంటే స్థానికుడు. పెద్ద, చిన్న అన్న భేదం లేకుండా అన్ని ఉద్యోగాలు స్థానికేతరులకే దక్కడం మొదలైంది. ఈ పరిస్థితుల నేపథ్యంలో ముల్కీ హక్కులు కాపాడటానికి, పౌరసత్వపు హక్కులు సంపాదించడానికి, ప్రజలచేత ఎన్నుకోబడిన శాసనసభకు జవాబుదారీ వహించేలా రాజకీయ సంస్కరణలు సాధించడానికి ఒక ప్రజాసంగం అవసరమని పలువురు భావించారు. 1934 సంవత్సరంలో "నిజాం ప్రజల సంఘం" అనే ఒక ప్రజాసంఘం ఏర్పడింది.

దీనిని ఉర్దూలో "జమీయత్ రిమాయాయె నిజాం"గా పిలుస్తారు. ఈ సంస్థ అధ్యక్షులుగా నవాబ్ సర్ నిజామత్ జంగ్ ఎన్నుకోబడ్డారు. నిజామత్ జంగ్ హైకోర్టు న్యాయమూర్తిగా, నిజాం మంత్రిమండలిలో రాజకీయ శాఖ మంత్రిగా కూడా పని చేశారు. వీరితోపాటు డాక్టర్ లతీఫ్ సయీదు, రామచంద్రనాయక్‌లు ఉపాధ్యక్షులుగా, సయ్యద్ ఆబిగ్‌హసన్, బూర్గుల రామకృష్ణారావు, శ్రీనివాసశర్మలు కార్యదర్శులుగా, బారిస్టర్ నేషీర్ చీనాయ్ కోశాధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు.

**90)** **జవాబు : (3)**

**వివరణ :**

హైద్రాబాద్ రాజ్యం వ్యతిరేకంగా భారత ప్రభుత్వం తీసుకున్న ఆర్థికపరమైన చర్యలు, ఆంక్షలు :-

1) హైద్రాబాద్ రాజ్యముగుండా ప్రయాణం చేసే భారతీయ రైళ్ళ సంఖ్యను రోజుకు ఒకటే పరిమితం చేసింది, ఆ ఒక రైలుకు కూడా భారత సైన్యం పహరా తప్పనిసరి చేసింది.

2) హైద్రాబాద్ రాజ్యమునకు బదిలీ చేయబడే భారత ప్రభుత్వ సెక్యూరిటలపై పరిమితి విధించారు, అలాగే హైద్రాబాద్ రాజ్యం నుండి జరిగే బంగారం, వజ్రాభరణాలు, నాణాల ఎగుమతులపై నిషేధం విధించారు.

3) హైద్రాబాద్‌కు చెల్లించాల్సిన భారతీయుల ఋణ మొత్తాలను నిలిపివేస్తూ రిజర్వ్‌బ్యాంక్ నిర్ణయం తీసుకుంది.

4) ఇంపిరియల్ బ్యాంక్‌ఆఫ్ ఇండియా(ప్రస్తుతం ఎస్.బి.ఐ) మరియు హైద్రాబాద్ స్టేట్‌బ్యాంక్ మధ్యగల సంబంధాలను తక్షణమై రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది.

**91)** **జవాబు : (2)**

**వివరణ :**

1952 సెప్టెంబర్ 3న విద్యార్థుల ర్యాలీ సందర్భంగా తీవ్ర ఉద్రిక్తలు చేలరేగడంతో శాసన సభ్యులు, న్యాయవాది అయిన కొండా లక్ష్మణ్ బాపూజీ విద్యార్థులకు నచ్చజెప్పి రాళ్ళు విసరడం ఆపించారాయన, కమీషనర్ శివకుమార్ లాల్, మెజిస్ట్రేట్ బషీర్ అహ్మద్‌లకు కూడా నచ్చజెప్పి కొద్ది దూరం వెనక్కి పంపించారు. ఇంతలో నాలుగు దిగ్గల నుండి వేలాది మంది సిటీ కాలేజీ, మదినా బిల్డింగ్, పత్తరగట్టి, చార్‌మీనార్ వైపు నుండి పోలీసులున్న వైపు నినాదాలిస్తూ వచ్చారు.

**92)** **జవాబు : (4)**

**వివరణ :**

1952 ముల్కి ఉద్యమ సమయంలో ప్రివెంటివ్ డిటెన్షన్ కింద అరెస్టు కాబడిన శాసన సభ్యుడు మరియు అవాద్ అనే ఉర్దూ పత్రిక సంపాదకుడు సయ్యద్ అక్తర్ హుస్సేన్, ఇతనితో పాటు అరెస్టు కాబడ్డ మరో పాత్రికేయురాలు బేగం సాదిక్ జహన్.

**93)** **జవాబు : (2)**

**వివరణ :**

ఎస్.ఆర్.సి సభ్యులు :

1) జస్టిస్ సయ్యద్ ఫజల్ అలీ (అధ్యక్షుడు)

2) హృదయనాథ్ కుంజ్రూ

3) కవలం మాధవ ఫణికర్

**94)** **జవాబు : (2)**

**వివరణ :**

తెలంగాణను సమర్థించే ఎస్.ఆర్.సి సిఫారసులు :

1) భవిష్యత్తులో తెలంగాణ ప్రాంత డిమాండ్‌లను (ఉదారణకు నందికొండ, కిష్టా పురం ప్రాజెక్టు) విశాలాంధ్రలో అంతగా పట్టించికోరన్న భయం తెలంగాణ ప్రజలలో వ్యక్తమౌతుంది.

2) కోస్తాకు చెందిన ఆధునికులు దోపిడీ చేస్తారేమోనన్న అనుమానం తెలంగాణ ప్రజల్లో ఉంది. ప్రభుత్వ ఉద్యోగాలు తమకు దక్కనీయరన్న భయాలూ ఉన్నాయి.

3) తెలంగాణ తనకు తానుగా ఒంటరిగా మనగలిగిన సుస్థిర రాష్ట్రం అయితదన్న నమ్మకం తెలంగాణ ప్రజల్లో ఉంది.

**95)** **జవాబు : 1**

**96)** **జవాబు : 2**

**97)** **జవాబు : 1**

**98)** **జవాబు : 1**

**99)** **జవాబు : 3**

**100)** **జవాబు : 1**